**పత్రికా ప్రకటన** **తేది.02.08.2017.**

# పచారీ షాపులో దొంగతనానికి పాల్పడిన నలుగురు నిందితుల అరెస్టు

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.02.08.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు గవర్నర్ పేట, బీసెంట్ రోండు, తుమ్మల బ్రదర్స్ షాపు వద్ద అనుమానాస్పదంగా ఉన్న నలుగురు నిందితుల అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

ఒన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి, కాళేశ్వరరావు మార్కెట్ నందు, పద్మ (ట్రేడర్స్) మిని హోల్‌సేల్ డాల్స్ మరియు జనరల్ మర్చెంట్స్ షాపులో గతకొంత కాలంగా షాపులోని 1) మినప గుండ్ల బస్తాలు, 2) కంది పప్పు, 3) జీడి పప్పు, 4) పశ్చి శనగ పప్పు, 5) పుట్నాల పప్పు, 6) యాలుక్కాయలు గత కొంత కాలం ఎవరో గుర్తుతెలియలని వ్యక్తులు దొగిలిస్తున్నట్లు ది.26.07.2017న ఇచ్చిన పిర్యాదు మేరకు ఒన్ టౌన్ పోలీసు వారు కేసు నమొదు చేసి సి.సి.యస్. పోలీసు వారికి అప్పగించడంజరిగింది.

విచారణలో ది.02.08.2017న గవర్నర్ పేట, బీసెంట్ రోండు, తుమ్మల బ్రదర్స్ షాపు వద్ద అనుమానాస్పదంగా ఉన్న నలుగురు నిందితుల అదుపులోకి తీసుకుని వారిని విచారించగా వీరు ఒన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి, కాళేశ్వరరావు మార్కెట్ నందు, పద్మ (ట్రేడర్స్) మిని హోల్‌సేల్ డాల్స్ మరియు జనరల్ మర్చెంట్స్ షాపులో పనిచేసున్న 1) వజ్జా సత్యన్నారాయణ (57), 2) పైలి కృష్ణవేణి (47), 3) సముద్రాల వెంకట రామారావు (50), 4) ముడియం రమేష్ (46) వీరు అదే షాపులో పనిచేస్తు గత కొంకాలంగా ఎవరికీ అనుమానం రాకుండా 1) మినప గుండ్లు (100 కిలోల బస్తాలు)-5, 2) కంది పప్పు (100 కిలోల బస్తాలు)-5, 3) జీడి పప్పు (50 కిలోల బస్తాలు)-1, 4) పశ్చి శనగ పప్పు (100 కిలోల బస్తాలు)-8, 5) పుట్నాల పప్పు (100 కిలోల బస్తాలు)-6, 6) యాలుక్కాయలు (20 కిలోల బస్తాలు)-1, దొంగిలించి నట్లు వెల్లడి అయినది.

ఈ నేపథ్యంలో ది.02.08.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు గవర్నర్ పేట, బీసెంట్ రోండు, తుమ్మల బ్రదర్స్ షాపు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న 1) వజ్జా సత్యన్నారాయణ (57), 2) పైలి కృష్ణవేణి (47), 3) సముద్రాల వెంకట రామారావు (50), 4) ముడియం రమేష్ (46)లను అరెస్ట్ చేసి, వీరి వద్దనుండి సుమారు 3 లక్షల విలువ చేసే చోరీ సరుకును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --